

సీఎం చంద్రబాబు నుంచి పురస్కారం అందుకుంటున్న కమిషనర్ శివరామకృష్ణ

# తాడిపత్రికి జాతీయ స్వచ్ఛ పురస్కారం

**తాడిపత్రి పట్టణం:** తాడిపత్రి పురపాలికకు ఆదివారం గాంధీ జయంతి సందర్భంగా తిరుపతిలో నిర్వహించిన బహిరంగ సభలో జాతీయ స్థాయి పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పురపాలిక కమిషనర్ శివరామకృష్ణ 'న్యూస్‌టుడే'తో చరవాణిలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న స్వచ్ఛభారత్‌లో భాగంగా బహిరంగ మలమూత్ర విసర్జనను అరికట్టినందుకు ఈ పురస్కారం అందుకున్నట్లు చెప్పారు. తాడిపత్రి పురపాలిక సంఘం జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవటంపై సీఎం చంద్రబాబు నాయుడు, పురపాలిక మంత్రి నారాయణలు ఛైర్‌పర్సన్ వెంకటలక్ష్మి, తనను అభినందించారని తెలిపారు.



ముఖ్యమంత్రి నుంచి పురస్కారం అందుకుంటున్న ఛైర్‌పర్సన్ వెంకటలక్ష్మి